Regd. No. M. 3289 — విదేశపత్రిక లకా — Regd. No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౭ — మే ౩౧వ తేది ౧౯౩౨ సోమవారము — అర్థసం॥ చందా ౩

తూపుబజారు హైద్రాబాదు - దక్కన్.

సంపుటము ౧౨ — సంచిక ౭

ప్రాచీన హైందవ నాట్యశాల [illegible]

ప్రదర్శనశాల.

శ్రీ గజపతిరాయ్ వర్మగారు

[illegible]

ప్రాచీన ప్రదర్శనాల పట్టిక

[illegible]

Every thing is an art [illegible]

[illegible]



భారతీయౌషధుల విలువ

శ్రీయుత మహాదేవ దేశాయిగారు

"వెల్లుల్లి ప్రయోజనములు" అను వ్యాసములో నేను డాక్టర్ కెల్లాగ్ గారిని పేర్కొనియుంటినిగదా! వారిప్పుడు లండనులో నున్నారు — వారిట్లు వ్రాయుచున్నారు:

"వాతమువల్ల కలిగిన వ్యాధులను తగ్గించుటకై గాంధి మహాత్ముడు వెల్లుల్లిని ఉపయోగించుటను గూర్చి మీరు వ్రాసిన వ్యాసము నాకు చాల నచ్చినది. వెల్లుల్లియొక్క మందు ఉపయోగములను గూర్చి నేను చదువుకొనిన నాకు చాలగొప్పయు మనస్సుకు ఆనందమును కలుగుచు, ఆయుర్వేద వైద్యశాస్త్రము వెల్లుల్లి వాడుకను ప్రశంసించి, అనేక రోగములలో దాని ఉపయోగమును వర్ణించినది. నిజముగా మనదేశములో గొప్ప సాధారణ వస్తువులు మందులలో ఎట్లో ఉపయోగించినను — కాని సౌకర్యములు లేక భారతీయ వైద్యులు ఈ మందులను తగినస్థానము కొసగజాలకున్నారు. ఇటీవల ఒక యూరపీయుడు పసుపు యొక్క ఆరోగ్యకరములగు గుణములను గూర్చి "లాన్సెట్" అను పత్రికలో వ్రాసిన వ్యాసము నేను చూచితిని. దీని అతడు కనిపెట్టినట్లు వ్రాసినాడు. మా ఇంటిలో చిన్నతనములో నేను ఈ పసుపును తినుచుండెడివారము. ఆహార పదార్థములందు పుష్టికరాంశములు (విటమినులు) ఎంత సమృద్ధిగా గలవో పరిశోధించు మన ఆయుర్వేదము ఇప్పటికే తెలిసి యున్నది. మనదేశములో ఇదివరకే పసుపుకు గల గుణములను గూర్చి తెలిసినను ఆంగ్లేయులు మనకు చెప్పిన పిమ్మటనే ఆ పసుపును గూర్చి ఎక్కువ శ్రద్ధ వహించుచున్నాము. "లాన్సెట్" పత్రికలో వ్రాసినవారు ఇప్పటికి తెలిసిన యథార్థమును గూర్చి చెప్పనక్కరలేదు. పసుపువాడుకలో గొప్పతనము గలదని మనదేశమునందు ఇంకను ఇట్టి ఉపయోగములను మన వైద్యులు తెలిసికొని యున్నారు. వారి యోజనములను సరిగా పరిశోధించి యుపయోగించుటకు ఇట్టి పరిశోధనలను చేయుటకు సమర్థులగు వారిని ప్రోత్సహించవలసియున్నది — కాని ఇందుకన్ని సౌకర్యములును సమృద్ధిగాగల ఒక లాబొరేటరీలో మంచిశిక్షితులగు వారలు ఈ పరిశోధనలను జరుపవలెను. ఇట్టివానిని చేయుటకు ఏర్పాటుగల లాబొరేటరీలను, అంతర్జాతీయ పరిశోధనలను ఇచ్చట భారతదేశములో నేను చేరి — ఆయుర్వేదౌషధములలో అనేకము చాల తేలిగా పని చేయుటలోనూ నిజముగ మంచిపనిచేయును — కాని పాశ్చాత్యవైద్యశిక్షణపొందిన మనము పాశ్చాత్యవైద్యమువలెనే గుణములను కనుగొనకుంటిమి. మనమిప్పుడుపయోగించుచున్న ప్రియమైన పాశ్చాత్యౌషధములకన్న ఎక్కువ చాలా తేలికైన కొన్ని భారతీయౌషధులను ఉపయోగించుకూడదా యని ఆలోచించుటకే ఆగను"

భారతదేశములో ఇంకను పరిశోధించవలసియున్న ఔషధులను, చెట్లు తీగెలను అపారముగ గలవు — కొట్టి పాశ్చాత్యవైద్యమందు శిక్షణపొందినవారును, వారల సోదరులగు దేశీయ వైద్యులు కలిసి పనిచేయవలసిన అవసరమును గూర్చి ఎంతయో చెప్పనవసరము లేదు — కాని పాశ్చాత్యవైద్యులు దేశీయ వైద్యులను తమకంటె తక్కువవారనిగ భావించుచున్నారు. దేశీయ వైద్యులు తాము పెట్టిన పరిశోధనలనుగాని చేయక ఎప్పుడో తాతలకాలనాడు వారలవ్రాసిన దానిపైనే పరిశీలితములనే గొప్పగొప్పగ చెప్పుకొనుచు ఊరకుందురు.

* * *

పుష్టికరాహారము

బ్రిటిషు ప్రభుత్వముయొక్క ఆరోగ్యమంత్రియు, స్కాట్లెండు సెక్రటరీయు పుష్టికరాహారవిషయమున కొన్ని సలహాలు చేయుటకు నియోగించిన సలహాసంఘము "యావత్తు విచారణీయవిషయములు ఒకసారి మొదట సర్వసాధారణముగా పరిశీలించి నట్టి పలితములు" అను నివేదికలో ఇప్పుడు వెల్లడించినది. ఈ విచారణసంఘమందు గొప్పగొప్ప వైద్యశాస్త్రజ్ఞులును, సైంటిస్టులును సభ్యులుగ నుండిరి. ఐరోపా మహాసంగ్రామానంతరము బ్రిటిషుదేశీయుల ఆహారములో చాలవృద్ధికలిగినట్లు అనివేదికలో తెలియజేయబడినది. కాని బ్రిటిషుజాతియొక్క ఆరోగ్యమును శరీరము, సంతృప్తికరమగు స్థితికి తెచ్చుటకు ఇంకను పలువిధములైన పనులు చేయవలసి ఉన్నది. "అనివేదికలో సూచించబడినది. ఉపయోగించబడు ఆహారపదార్థములలో ఇప్పటికంటె ఎక్కువమార్పు అవసరమని చెప్పును. విచారణసంఘమువారు పండ్లు, ఆకులు, ఆలుగడ్డలు, గుడ్లు, చేపలు మొదలగువానిని ఎక్కువగా తినవలెను, అన్నిటికంటె ముఖ్యముగా పాలు ఎక్కువ ప్రాధాన్యము వహించవలెనని సూచించిరి. మరియు "చాలినన్ని పాలు త్రాగుటపరిపూర్ణపుష్టికి మార్గము అని మా అభిప్రాయము" అనుచున్నారు. శిశువులకు ఒకటిన్నర పైంటులు అనగా సుమారు (పైంటు అన గాగ్యాలనులో ఎనిమిదవవంతు) గర్భిణీస్త్రీలును, పురుటితల్లులును రోజుకురెండు పైంట్లును, సంఘమందలి తక్కిన పెద్దవారలు రోజుకు సగము పైంటును అనగా ఇప్పుడు ఇంగ్లాండులో త్రాగు ప్రతిపురుష పరిమాణముకంటె రెండింతలు — త్రాగుట అవసరమని విచారణసంఘమువారు అభిప్రాయపడుచున్నారు.

మరియు నివేదికయందిట్లున్నది. "ఆరోగ్యస్థితిలో జూచిన, ఆరోగ్యమును పుష్టిని భావిసంతతిలో రోగనిరోధకశక్తిని వృద్ధిచేయుటలో నిరుపద్రవమైన పాలను, ముఖ్యముగా తల్లులు, శిశువులు, బాలురు ఎక్కువ త్రాగుటకంటె పనిచేయు మరి ఏ ఒక్క మార్గము గానిలేదు. కావున ఇప్పుడున్న ఇకముందు కూడ పాలసరఫరాను పరిష్కరించుటలో ప్రభుత్వముయొక్క ముఖ్యోద్దేశ్యము మేము చెప్పినన్ని పాలను నిష్ఠదర్శిదులకూడ కొనగలచౌకధరకు లభించునట్లు చేయుటయై ఉండగలదు. పాలిమందిజనుల ఆహారములో పాలు చాల తక్కువగానుండుట మాకుచాల విచారమును కలిగించినది.

"ది మానేజ్మెంట్ అండ్ నేషన్" అను పత్రికలో ఇంగ్లాండుదేశీయులలో ఆదాయమును బట్టి విభాగములైన నాలుగువర్గములలో అందరమును కొనుటకు లభించుధనమును తెలిపి; "ఇపుడుకంటె ఎక్కువపాలను, గ్రుడ్లను, చేపలను ఆహారములో ఉపయోగించుకొనవలెనని జనులకు సలహాయిచ్చుట వారల ప్రస్తుత స్థితులలో చంద్రుని భుజించవలసినదని చెప్పినట్లుండును" అని విమర్శించుచున్నది. ఈ మాటలు మనదేశమునందలి దేశముయెడ ఇంకను ఎక్కువ తగియున్నది.

* * *

నిరుపద్రవక్షీరము

పాలు తేటగను, పరిశుభ్రముగను నున్నంత మాత్రమునచాలదు. అవి నిరుపద్రవమైయుండవలెను. క్షయ, చిన్నపొంగు (?), రఫ్గుపరనిపుజ్వరములు అనునవి పాలనుండి పుట్టురోగములని ఇపుడందరును ఒప్పుకొనియున్నారు. కొట్టి నిరుపద్రవమైన పాలు త్రాగవలెనని నొక్కిచెప్పుచున్నారు. ప్రసిద్ధ స్త్రీపురుష వైద్యులు సభ్యులుగగల ప్రజారోగ్యసంఘము (ది పీపుల్సు లీగ్ ఆఫ్ హెల్తు) ఈవిషయములో పరిశోధనలను చేసినది. ఈసంఘము మానవులకు వచ్చు క్షయవ్యాధికి కారణము ఎంతవరకు పశువులనుండి సంక్రమించుచున్నదియో యున్నదో కనుగొనుటకు ఒక ఉపసంఘమును నియోగించినది. ఉపసంఘమువారి నివేదికవలన తేలికదేమనగా, "ఇంగ్లాండులోను వేల్సులోను క్షయవలన సంభవించుచున్న మరణములలో నూటికి ౬ వంతులు పశువులలోనుండి క్రిమిబీజములవలననే జరుగుచున్నవి. ఈకారణముచే ఇంగ్లాండులోను వేల్సులోను, ముఖ్యముగా శిశువులలో సంవత్సరమునకు ౨౦౦౦ మంది మరణించుచున్నారు. ప్రతిసంవత్సరము ఆవులలో ౪౦౦౦౦ పశువులకు ఇట్టి క్రిమిబీజములు సంక్రమించుచున్నవి. "ఉపసంఘమువారు పాలిచ్చుపశువుల మందలలో క్షయలేకుండ చేయవలెననియు, పాలను శాస్త్రరీతిగను పద్ధతి ప్రకారమో, లేక వాటిని నిరుపద్రవముచేయుటకు శాస్త్రసమ్మతమైన మరియే పద్ధతి ప్రకారమో శుద్ధి చేయవలెనని చెప్పిరి. పైన పేర్కొనినసంఘమువారు సభ్యులను డాక్టరులమ్మిళ్ళునారు స్త్రీసంబంధమైన క్షయను "పాలుతీయుటలో తగినంత శుభ్రతవిధానము సవలంబించియు, ఇతరములైన తగినమార్గములచేతను పాలను నిరుపద్రవముగ జేసి" నివారించవచ్చునని చెప్పుచున్నారు. మరియు ౫ ఏండ్లలోపు వయస్సుగల బాలలలో "గ్రంధులసంబంధమైన రోగములలో ప్రతిశతి ౫౦ కంటె ఎక్కువయు, ముక్కు చెవ్వులును తీసివేయరోగము, గండమాలారోగములలో సగముకంటె ఎక్కువ, ఎముకలు, సంధులరోగములలో మూడవవంతున్ను, ప్రయాణమున్నలైన ప్రమాదకరములైన మెదడు పొరలైనమెదడుజ్వరము వంటిరోగములలో నాలుగవవంతును పాలనుండి సంక్రమించినవే" అని వాదించుచున్నారు.

భారతదేశములో అట్టి పరిస్థితులెట్లుండునో మనవైద్యులు నిజము తెలిపెదరా!

—హరిజనపత్రిక.


ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

పులేక సూటర్స్, పులేక అండ్ కాటన్ సాక్సు, బ్లోజెస్ మొదలైన రకములు, కాటన్ అండ్ సిల్కులో, (ఫాక్స్) అన్నిరకములు, సిల్కు అండ్ కాటన్ దస్తీలు, ఫర్ ఫోల్డింగ్, చెస్టర్ ఫోల్డింగ్, సాలార్ జంగ్ కేప్, కాశ్మీర్ వుల్ మొదలైన అన్నిరకముల టోపీలు సిద్ధముగా దొరకును.

ముఖ్యముగా గమనింపుము:—ఆర్డర్ల పై కోరిన ప్రకారం టోపీలనుయిరువది నాలుగుగంటలలో తయారుచేసి యివ్వగలము.

ఆర్. గోపాల్
జనరల్ క్యాప్ మర్చంటు
బస్టాండ్ కోటీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్షిణ



ముఖాన కత్తివేసినా

నెత్తురుచుక్క కనబడదు

ఇటువంటివారికోసమే అమృత.
అమృత సేవిస్తే శరీరానికి రక్తం పడుతుంది. కండ పడుతుంది.
ఆరోగ్యసంపదలకు అమృత

కేసరికుటీరం—ఎగ్మూరు—మదరాసు.

తెలంగాణా వార్తలు

ప్రథమ వార్షికోత్సవము

[illegible]

శ్రీఆంధ్రభాషాభివర్ధనీ గ్రంథాలయము

(విలేఖరి)

జనగాం, ౨౪-౫-౩౭.

గోలకొండపత్రికా పాఠకులు పై గ్రంథాలయ విషయమై కొంతవరకు తెలుసుకొని యున్నారు.

[illegible] [శ్రీరామనవమి] నాటి సభా తీర్మానముప్రకారం మ॥ కామేశ్వరరావు గారు, శ్రీయుత సహ్యాద్రి కాశీపతిగార్లు మొదలగువారలు, కొందరొక సభ జరిపి గ్రంథాలయాభివృద్ధికై చేసినకృషిని [illegible] ఒకసమావేశము మ॥ ౧౬-౫-౩౭ బుధవారము నాడు చేయుటకు గ్రంథాలయము [illegible] [illegible] [illegible]

అందుచేత మేమిదివరకే [illegible] మ॥ నారాయణరావుగారు [illegible] [illegible] కామేశ్వరరావుగారున్నారు- [illegible] [illegible] మ॥ అవ్యక్తరావుగారు వీరు [శ్రీకృష్ణ] [illegible] అన్నారు- [illegible] జనామోదముతో యీ క్రిందితీర్మానం చేయబడెను.

"మ॥ ౧౧-౫-౩౭ బుధవారము నాడు గ్రంథాలయము [illegible] [illegible] [అనగా శ్రీయుత పెద్దిరాజయ్యగారు, శ్రీయుత పి- రాజరెడ్డి వకీలుగారు, సహ్యాద్రి కాశీపతిగారు, మట్టపల్లి నరసింహారావుగారు] సద్ప్రశంసించి కార్యనిర్వాహణము చేయుటయందు [illegible] [illegible] [illegible]"

మ॥ ౨౧-౫-౩౭ గురువారము నాడు [illegible] తీర్మానములో తెల్పబడిన స్థానిక ప్రముఖులు [illegible] గ్రంథాలయము [illegible] [illegible] నరసింహారావుగారు, [illegible] శ్రీయుత పెద్దిరాజయ్యగారిద [illegible] శ్రీయుత రాజరెడ్డివకీలుగారితో సం[illegible]

మ. వారిఆరోగ్యం పూర్తిగా చెడిపోయినందున యిట్టి విషయములందు శ్రద్ధతీసుకొననందుకు విచారపడుచు, అవసరమగుమార్పులు తప్పకచేసి, ఉత్సాహశీలురగు మ. డాక్టరు డి. గోపాలరావు, మ. పి. నారాయణరావుగార్లను తప్పక చేర్చుకోవాలన్నారు.

తరువాత వీరిసంభాషణయొక్క సారాంశము ప్రాతిరూపకంగా వ్రాయటం ముఖ్యమని మ. ఆప్తులు యీక్రిందివిధమైన కాగితం వ్రాశారు:

"మ ౨౧-౫-౩౭ బుధవారము నాటి సమావేశతీర్మానం ప్రకారము మేము అనగా— [illegible] నరసింహారావు, పెద్దిరాజయ్య, [illegible] రాజిరెడ్డివకీలు మొదలగువారలము, మ ౨౧-౫-౩౭ గురువారం సాయంకాలము [illegible] సంప్రతించి శ్రీ ఆ. గ్రంథాలయాభివృద్ధికై యీక్రిందివిధముగా తీర్మానించి ఆమోదించుచున్నాము.

తీర్మానములు

౧ ఆంధ్రమహాసభవారేర్పరచిన కార్యనిర్వాహకవర్గమందు [illegible] [illegible] కొన్నిమార్పులుచేసి, గ్రంథాలయాభివృద్ధికై ఉత్సాహముతో తగినకృషి చేయ [illegible] [illegible] (ముఖ్యమైనమార్పులు యిక్కడ [illegible]) ఆ ఆ మ. రా- శ్రీ [illegible] నరసింహారావుగారు— (యిదివరకు శ్రీయుత పెద్దిరాజయ్యగారుండిరి) కో- ఆ- శ్రీయుత పెద్దిరాజయ్యగారు. (యిదివరకు శ్రీయుత రాజిరెడ్డిగారుండిరి-) కార్యదర్శి మ-రా-శ్రీ డాక్టర్ గోపాల్ రావుగారు, (యిదివరకు సహ్యాద్రి కాశీపతిగారుండిరి-) స-శ్రీ మ-రా-శ్రీ-పి- నారాయణరావుగారు, [యిదివరకు మ-రా- కామేశ్వరరావుగారుండిరి-] మ-రా-రా-శ్రీ-పి-కాశీపతిగార్లను, సహాయాధ్యక్షులుగను, స-శో-ఆ- లుగను ఏర్పాటుచేసెను-

మ-౹౫౦-౫-౦౦ మ-కామేశ్వరరావు స-కాశీపతిగార్ల స్వాధీనములోనున్న గ్రంథాలయమును, నూతన కార్యనిర్వాహకవర్గమునందలి కార్యదర్శి, సహాయకార్యదర్శిగార్ల స్వాధీనము చేసి ఇందుగ్గరనుండి బాధ్యతాపత్రము నుతీసికొనవలయునని కోరుచున్నారు—"

మ-వె- నరసింహారావుగారు దానిపై మొదట సంతకముచేసి, శ్రీయుత పెద్దిరాజయ్యగారిదగ్గరకుపంపారు-

"శ్రీయుత పెద్దిరాజయ్యగారు అప్పుడు సంతకంచెయ్యకపోయినా, రెండవరోజు మ- ఆప్తులయింటికివచ్చేసి, గ్రంథాలయాభివృద్ధి, తమఉద్దేశ్యమంటూ, మ- కో- గారికి ఒప్పచెప్పినవారిందరిసంతకములు తీసికోవటం కూడా ముఖ్యమంటూ (ఒప్పచెప్పినవారిలో కొందరు, యిప్పుడు కృషిచేయదలచిన [illegible] మిగతావారి కాజ్ఞో జేపట్టను-) సంతకం చేశారు- సంతోషకరమైన విషయం- తదాయ్యతవిషయాలు తర్వాత-

కరీంనగరము జిల్లా పర్యటనము

ఆంధ్రోద్యమ ప్రచారము

(౨)

గంభీరరావుపేటలో కొంత ఆలస్యమగుట వలన సిరిసిల్లనప్పటికి కొంచెము ప్రొద్దు పోయిన ది. ౧౧గంటలవరకు ఆంధ్రమహాసభాధ్యక్షుని రాకకై సిరిసిల్ల పురవాసులు బాజాభజంత్రీల తో ఎదురుచూచుచుండిరి. ఆ రాత్రే మా అనుకొని తిరిగివచ్చిరి. అంతలోనే అధ్యక్షులవా రు హరిజనమహాసభ (శ్రీయుత కొండామేల భూమయ్య) (అఖిల సంఘ ప్రధానకార్యదర్శి) గారి యింటికి వచ్చిరి.

కార్యక్రమము

వచ్చినవారందరికిని శ్రీయుత భూమయ్యగా రు భోజనాదిసౌకర్యములు ఏర్పాటు చేయించి, విశ్రాంతి కలిగించిరి. వారు ఆనాడు చేసిన యేర్పాటులు, ఇచ్చిన ఆతిథ్యము శ్లాఘనీయము. భోజనానంతరము పురవాసులకు పలువురు యువజనులు, శ్రీ వేంకట కోనారావు గారు మొదలగువారు వచ్చి అతిథులతో ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపిరి. కొంత పురవాసులకు ప్రముఖులు, వకీల్లు ముఖ్యముగా శ్రీయుతులు శే-రామారావు, కాశచంద్రము గార్లు గ్రామాంతరము వెళ్ళియుండినందున వారి తో సంభాషించుటకు అవకాశము కలుగలేదు, అంతేకాదు. ఈ కారణమువలన, సిరిసిల్లాంధ్ర మహాసభయొక్క లెక్కల బాకీ స్థాయిసంఘము నకు చెందవలసిన సొమ్మును గురించి మాట్లాడి సొమ్ము రాబట్టుకొను వీలు కలుగలేదు. దాదాపు రెండు వత్సరములు గావచ్చినందున సిరిసిల్లలో ముఖ్యులైన వారితో లెక్కల పరిష్కరింపబడి ద్రవ్యము స్థాయిసంఘమునకు చేర్చుకొనవలెను. కలుగుననుకొని నిరర్థకమైనది. పోవుచు ఈ విషయమున ఏర్పాటులు చేసియున్నామో యుండలేదు. ఆనాడు అధ్యక్షులవారు సిరిసిల్లవర్తకుల సంఘము వైశ్యాయవారి మహాశయులకు ఎన్ని రోజు వివరముల క్రింద తెలుపబడియుండెను. వారు త మ అనానుకూలమును ప్రకటించియైన యుండ లేదు. ప్రజాహితకార్యములపట్ల ఇట్టి జాలుబా రితెని వర్తనము మహాఘోరి అన్యాయము అని చెప్పు కొని విచారమును తెలిపిరి.

సిరిసిల్ల

ఇచ్చట జనసంఖ్య దాదాపు ౫౦౦౦. ఇది తాలూకా స్థలము. న్యాయవాదులు పలువురు కలరు. చతుర్థాంధ్రమహాసభ జయప్రదముగా జరిగినస్థలము: ఇచ్చట ప్రభుత్వమువారి మిడి ల్ స్కూలును, బాలికలపాఠశాలయు కలవు. ప్రభుత్వమువారి ఆంగ్లవైద్యపద్ధతిగల వైద్యాలయము కొక, యూనాని వైద్యాలయము కూడ యున్నది. ఇది స్థానిక జనసామాన్యమును ఎక్కువగా ఆకర్షించుచుండలేదని తెలియుచున్నది. వీరుకాక ముగ్గురు ఆయుర్వేద వైద్యులు కలరు-ఒక హోమియోపతి వైద్యాలయమున్నది-ప్రభుత్వసహాయమును పొందనిది- అయిన ను దీనిలాభము చే జనులు మెచ్చుగా పొందు చున్నారని తెలియుచున్నది.

శ్రీ శారదాంధ్ర భాషా నిలయము

ఇది ౧౩౦-౫-౩౨ ఫ తారీఖున స్థాపింపబడి నది. ... గ్రంథములు ... పుస్తకములు ... హోమియోపతి వైద్యుడు ... గృహమున జరుపబడుచు న్నది-సభ్యులసంఖ్య ౩౫ దీనిఅధ్యక్షులు శ్రీ రాజా ... రావు దేశాయిగారు: ఈ సంస్థ ... ౧౦౦లో ఉదు. ఇది శ్రీయుత ... దేశాయిగారి ఆధీనమున నున్నదని తెలియుచున్నది. ... కాని ... క్రింద ప్రచురణము ... తెలిసినది ... [illegible]

హరిజన పాఠశాల

ఇచ్చటిపాఠశాల చతుర్థాంధ్రమహాసభతరు వాత సంవత్సరము క్రింద, హరిజనసేవకసంఘా ధ్యక్షులగు శ్రీయుత రావి నారాయణరెడ్డిగారి కృషివలన స్థాపింపబడి ప్రముఖుల తోడ్పాటు తో జరుగుచున్నది- దీనిలో హరిజనబాలురు ౧౦మందికలరు-కొందరుపెద్దలుకూడ విడిగా కూర్చుండి చదువుచున్నారు- వ్యయము సగము హరిజనసేవకసంఘమువారి కిచ్చెదరు సగము స్థానికులు భరింతురు-హరిజనులలో మాలలు, మాదిగలుకలరు-ప్రతినెలవ్యయము,రు౧౦-౦-౦- ఉపాధ్యాయుడు చెప్పినదిగా తెలియవచ్చెను.

వీడుకోలు

సాయంత్రము ౫గంటలకే మరల శ్రీయుత భూమయ్యగారిచే నొసగబడిన అల్పాహార ములపానీయములు ఆయినతరువాత అధ్యక్షులు పరిజనముతో పుష్పమాలాలంకృతులై, స్థానికులగు యువజనుల ఆంధ్రమాతకుజయ జయధ్వానములు చెలరేగ కరీంనగరమునకు మోటారుపై బయలుదేరిరి-అధ్యక్షుల దర్శనార్థమై వచ్చిన యువజనులందరు శ్రీభూమయ్యగారి యుపాహారవిందునందు పాల్గొనిరి.

(౩)

కరీంనగరము

సిరిసిల్లనుండి బయలు దేరటపడువేళకు అధ్యక్షులపరిజనముకంటె ఇచ్చటికివచ్చి, జిల్లాసంఘ కార్యదర్శులగు శ్రీయుత రామకిషన్ రావు [ప్లీడర్ హైకోర్ట్] గారిభవనమునకు వెళ్ళి విచారించగా వారు గ్రామాంతరమునకు వెళ్ళిరని తెలిసినందున ముసాఫిరుబంగళాకువచ్చి అరాత్రిఅచ్చట నే బసచేసి మరునాటి [౨౦-౫-౩౭ ఫ] ఉదయమున ప్రోగ్రాము ప్రకారము సుల్తానబాదుకు వెళ్లవలచి కాఫీహోటలుకువెళ్లుచుండ గా వారిలో శ్రీరామకిషన్ రావుగారు ఆకస్మి కముగ కలసి, గతరాత్రితాను మోటారుప్రమాదమువలన ఆలస్యముగా వచ్చితినని తమ విచారమును తెల్పి కాఫీహోటలువరకు దయచేసి, అల్పాహారము నచ్చటికివచ్చిన అతిథులకేర్పాటు చేయించి, తరువాత వారిని సుల్తానాబాదుకువీడుకొల్పి, ౨౨ తేది ౧౩౪౬ ఫ నాడు కరీంనగరమునకు వచ్చుటకు ప్రార్థించి, ఆసమయమున స్థానికగ్రంథాలయ ప్రపద్ధముకైన ఉపన్యాసము జేకరచ వాగ్దానముపల్కిరి.

అటనుండి మోటారుమీద బయలుదేరి సుమారు పదిగంటలవరకు అధ్యక్షులు పరిజనముస హా, సుల్తానాబాదుచేరి, విఖ్యాతన్యాయవాదు లగు శ్రీయుత పురుషోత్తమరావుగారి భవనము నకేగిరి. శ్రీరావుగారు న్యాయస్థానమునుండి రి. సమాచారము తెలిసినమీదట వారుదయచేసి అధ్యక్షులకును-పరిజనమునకును ఆతిథ్యమొసగి విశ్రాంతి కలిగించిరి.

సుల్తానాబాదు

ఇదియొక తాలూకాస్థలము: జనసంఖ్య ౨౬౬౪. ఈజిల్లాలోని తాలూకాలన్నిటి లో చిన్నదిన్నది. కనుక నేటిచ్చట పైఠరీస్కూలు మాత్రమున్నది. మహమ్మదీయ బాలికలకు పాఠశాల కలదుగాని హిందూబాలికలకు పాఠశాలలేదు. ఇచ్చట మిడిల్ పాఠశాల స్థాపించుటకై ప్రజలు మూడుసంవత్సరములనుండి దరఖాస్తులు పంపుకొనుచున్నారు కాని ఇంతవరకు వారికోరిక ఫలించలేదు. ప్రభుత్వమువారి వైద్యశాలలను. కానిరోగులకు ఆశ్రయముచ్చి ఇను కల్పింపబడలేదు. యూనానీదవాఖానా యున్నది. దీనివ్యయము నెలకు రు ౧౨౫ వరకు ఉన్నదికాని జనులుదీనివలన లాభము యెక్కువగా పొందుటలేదు. ఈదవాఖానాను ఇక్కడ అవసరమనితలచి ప్రభుత్వమువారు ఈ తాలూకాలోనిదగు పోతకపల్లికి మార్చుటకు నాజ్ఞాపించిరి. కాని మరల ఎవరిఅనుకూలముకొఱకో గాని, తాత్కాలికముగా, ఇచ్చటనే ఉంచ నాజ్ఞాపించిరట! ఇచ్చట సీతారామయ్యగారను ఆయుర్వేద వైద్యులుకలరు వీరికి ప్రభుత్వసహాయములేదు. ఇచ్చట హరిజనులకు పాఠశాలలేదు.

వేణుగోపాలగ్రంథాలయము

దీనిస్థాపనము ౧౩౩౪ ఫ. పుస్తకముసంఖ్య ౩౧౧ వ. పత్రికలు ఉన్నవి. తెలుగునచ్చమున్నవి మంచిస్వంతగృహముకలదు. అధ్యక్షులు శ్రీయుత పురుషోత్తమరావు వకీలుగారు: కార్యదర్శి శ్రీయుత వేణుగోపాలరావుగారు: గ్రంథాలయమున సాయంత్రము చిన్నసమావేశము జరిగినది. ఇష్టాగోష్ఠిగా దేశపరిస్థితుల, గ్రంథాలయములాభముల మాట్లాడబడినవి. ప్రతిదినము సాయంత్రమున దీనిని తెరచెదరు. వల్లభకు మేకను అను వైశ్యయువకుడు గ్రంథపాలకుడు.

దీనిలో వారమునకును రెండుసార్లును ఏకాదశినాడును స్థానికభజన మండలివారు భజన జరిపెదరు.

ఉస్మానునగరము

ఈతాలూకాలోని ఆప్పన్నపేటయను గ్రామమునకు ఉస్మానునగరమను పేరుపెట్టబడినది ఇచ్చటికి తాలూకా ప్రధానస్థలముగా మార్చవలయునని తీర్మానములు అగుటయే గాక ౧౩౩౫, ౩౬, ౩౭, ౩౮, ౩౯, ౪౦ ఫసలీవరకు ప్రతి బడ్జెటులలో ఉస్మానునగరుతాలూకా ముస్తఖరు సుల్తానాబాదు అని వ్రాతపూర్వకము జరుగుచుండెను. కాని తరువాత అపద్ధతిమాని వేసి, తాలూకా సుల్తానాబాదు అనిపూర్వ పుపద్ధతి అవలంబింపబడినది.

అల్పాహారవిందు

శ్రీపురుషోత్తమరావుగారు సాయంత్రము అతిథులకు అల్పాహారవిందు నొసగిరి. జిల్లాసంఘము తరఫున ప్రచారకు నేర్పాటుచేయుటకు అవసరమగు నిధికొఱకు తమతాలూకాపక్షమున నూరురూపాయలు సమకూర్చెదమని వాగ్దానమునర్చిరి. సాయంత్రము ౫॥గంటలకు అతిథుల పెద్దపల్లికి ప్రయాణమైవెళ్లిరి.

ప్రకటన

నిజాంఆయుర్వేద మహావిద్యాలయమునకు ... వార్షిక పరీక్షానంతరము తీసుకొనిరి ... అవు సెలవులారంభమై మూయబడినది. తిరిగిన అమర్దాదు ౧౫ నుంచి కాలేజి తెరవబడు చున్నది. నూతనవిద్యార్థులు యీ అమర్దాదు నెల ఆఖరువరకు చేర్చుకొనబడుదురు.

ఆయుర్వేదవిద్య నభ్యసించ కుతూహలముగల వారు త్వరపడి దరఖాస్తులు ప్రిన్సిపాలు ఆయుర్వేద కాలేజిపేర పంపుకొన్ని చేరవలయును. ఆలసించిన స్థానములు దొరకజాలవు.

సుల్తానబజారు
29—5—1937
ఇట్లు
కార్యదర్శి
నిజాంఆయుర్వేదకాలేజ్



గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ ర వైశాఖ బ॥ ౬.

సోమవారము

ప్రళయ తాండవము.

రెండువారములనుండి బ్రిటిషు ఇండియాలో ఏదిక్కున జూచినను ప్రళయతాండవచర్యలు ఘోరముగ చెలరేగుచున్నవి. భారతదేశజనసంఖ్యసమస్య నిజముగ ఒకగొప్ప జనసంఖ్యాధిక్యసమస్య కానప్పుడు ఈ ఘోరచర్యలచే జనులప్రాణములు ఎగురగొట్టుచుండుట మరింత దారుణమనిపించక మానదు. ఈ ఘోరములన్నియు పత్రికలలో మతకలహములనుపేర వెల్లడియగుచున్నవి. కాని ఇందెన్ని నిజముగా మతసంబంధములగు కారణములచేపుట్టినవో తెలుపుటయే చాల కష్టముగ నున్నది. మద్రాసులో ఈవిధముగ జరుగుచున్న దుండగముల పరంపరలకు మూలకారణము ఇంతవరకును కనుగొనబడలేదు. మదరాసునగరము ఎంతో కాలముగా ఇట్టిదుండగములకు నిలయముగాక సుఖముగనుండెను. కాని ఇపుడు అదికూడ ఈఘోర పిశాచముచే ఆక్రమించబడినది. వజీరుస్థానము, షికార్పూరు, లాహోరు, సింధు, లక్నో—ఈనగరములప్రాంతములన్నియు ఇపుడు ఈ ఘోరములచే అదరిపోవుచున్నవి.

లోతుకుదిగి నిజమువిచారించిన, ఈ దారుణచర్యలకు తగినంత ఆధారము కనిపించనేకనిపించదు. ఒకచోట "అదుగో అక్కడఒకపుస్తకము కొద్దిగా కాలినది" అని తుంటరులెవ్వరైనను వదంతిని వ్యాపింపజేసిరేని, నిజమువిచారించకయే జనులొకరినొకరిని కొట్టుకొనుట పిచ్చివారలపనియా, మంచివారల పనియా? అచ్చుయంత్రములు సమృద్ధిగానున్న కాలములో ఒకపుస్తకము కాలిపోయినందుకై వివేకములేకుండ కొంతమంది ప్రాణములతీయుట ఎందుకు? మతగ్రంథమునకు అవమానము జరుగుట సహించలేకయున్నచో, మతగ్రంథము నవమానము చేసినవానిని కనుగొని వానికి శిక్షవిధించుటను ఏర్పాటుచేయుటవల్ల ఇతరులు అట్టిదుండగములను మానుకొనవచ్చునేగాని, ఎట్టిపాపమెరుగని జనులనుకూడ ప్రాణములుతీయుటకు ప్రారంభించినచో క్రమక్రమముగా జనములేకపోగా, నష్టము హెచ్చగుచున్నది. ఇట్టిఘోరచర్యలకు కొంతకాలము అలవాటుపడినతర్వాత శత్రువులు భయముమాని, కోపావేశవశులై నిషిద్ధచర్యలను మరల మరల చేయగల్గుదురు. స్థూలముగా బ్రిటిషుఇండియాఎటివలెకు వచ్చియున్నదనగా ఎక్కడనైన ఒకహిందువు, ఒకముసల్మానును ఒకనేరములో వాదిప్రతివాదులని వినబడిన చాలు. దానిలో అసలుదోషి, నిర్దోషియను భేదములేక కొన్నిపండలమంది ప్రాణము లెగిరిపోవలసినదే! ఇది నిజముగా చాల శోచనీయమైనస్థితి! దీనిని ప్రళయతాండవమనక, ఏమనవలయును?

గస్తినిషాన్ ఆరు ౧౩౪౬ ఫ.

నిగ్రానిలోనున్న పాయెగాక్రింది ఇనాములు అభియోగతీర్పులు

భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారి కార్యాలయమునుండి ౧౩౪౬ ఫసలి ఖుర్దాదు ౨౪ వతేది గస్తినిషాన్ ౬ ద్వారా ఈక్రింది వివరములు తెలియుచున్నవి:-

మూడువిధములగు పాయెగాలు ప్రభుత్వ ప్రత్యేకతయము (సర్ఫ్‌ఖాస్) నిగ్రానిక్రిందయుంచబడియుండి, ఈయేర్పాట్లు కంట్రోలర్ జనరల్ ద్వారా తరువాత పాయెగామంత్రిద్వారా జరుపబడుచుండెడి కాలములో పై మూడు పాయెగాలలోని ఆత్యాముల్తానివాను లకు సంబంధించిన అభియోగము నడుపుకొనుటకు వారివారి అధికారము ననుసరించి పాయెగావారిచే అనుమతి లభించుచుండుటయో, లేక ప్రభువుగారినుండిపొందుటయో యుండెను. కాని, పాయెగావారు లేక అపాయెగాసంబంధించిన కమిటీద్వారా తీర్పుచేయబడుటకు అధికారమివ్వబడినప్పటినుండి, పరాజితులగు నాకు పాయెగా అధికారులచే తేల్చబడిన ఫలితమునకు తృప్తిపొందక ఏవిధమునైన ప్రభుత్వమునకు సంబంధించిన ఆత్యాతుశాఖలో నిగ్రాన్యాయమునకొరకు ప్రయత్నించుచున్నారు కాని ఇట్టిఅభియోగములతిరిగి ప్రభుత్వశాఖ నిచేయుట సమంజసముకాదు. అందువలన ౧౩౪౬ హి జి మొహర్రం ౨౫ వతేదినాడు శ్రీ ప్రభువుగారిట్లుఫర్మాయించిరి. ఈవిషయమై కౌన్సిలు కూడా సిఫారసుచేసియుండెను ఫర్మానవివరమిది:-

"౧౩౪౬ హిజ్రి జిల్హజ్జా ౨౫ వతేదినాటి ఫర్మానుపై ౧౩౪౬ ఫసలిలో ౧౨ గస్తీ ఆయనుతేదిలను పాయెగాలలో ఆత్యాసు ల్తానివాను అభియోగములలో అంత్యతీర్పు పాయెగావారిచే చేయవలదని హెచ్చరించబడినది. ఫర్మానుకు పూర్వము ఆత్యాసుల్తానివాను అభియోగములలో పాయెగావారు, వారి అధికారయుక్తవారైనను లేకపోయినను చేసినతీర్పులు సక్రమముగానే జరిగినవి. అట్టిఅభియోగములవిషయమునందు తిరిగి చేయికలిగించుకొని వాదములుచేయుటకు వలనపడదు."

విదేశములకు పశువుల ఎగుమతి

కారణము? మేతలేదు!

హైదరాబాదు, తీరు ౨౧:-

మాన్వి మరియు రాయచూరు తాలూకాలలో పశువులకు మేతలభించుట దుర్లభమగుటచే చాలా పశువులను బ్రిటిషిండియా ప్రాంతములకు తోలుకొనిపోయి బహు కొద్దిధరలలో విక్రయించుచున్నారు.

జాగీరు, మఖ్తాల రాబడిలో ప్రభుత్వభాగ నిర్ణయము

భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారి కార్యాలయమునుండి ౧౩౪౬ ఫసలి అర్దిబెహిష్తు ౩౦వ తేదినాడొక బహిరంగపత్రము, నిషానీ ద్వారా ఇట్లువెలువడెను:-

"జాగీరుదారులు, మఖ్తాదారులు మొదలగు వారి సంవత్సరఆదాయములో ప్రభుత్వమునకు వచ్చుభాగము తేల్చునపుడు, జాగీర్దారు, లేక మఖ్తేదారుపక్షమున ఇవ్వబడిన ఇనాము భూముల ధారాలనుకూడా జాగీరుదారు, మఖ్తేదారుల సంవత్సరాదాయములో చేర్చవలసియుండునా లేదా అనుసమస్యయొకటి ఒక అభియోగ సందర్భమున తటస్థపడినందున ఇట్లు తేల్చబడినది.

ఇనాముభూముల ధారాలు జాగీరుదారు లేక మఖ్తేదారు వారియిష్టానుసారము వసూలుచేయజాలరు. అందువలన వారిఆదాయములో తగ్గింపునకుకారణమగుటచే ప్రభుత్వము వారిదీనిలోకూడ భాగము పొందుటకు కారణముకానరాదు. అందువలన చివరకు తేల్చనదేమనగా జాగీరుదారుని లేక మఖ్తేదారుని రాబడి నిర్ణయముచేయునప్పుడు మఖ్తేదారులేకజాగీరుదారు పక్షమున ఇవ్వబడిన భూముల ధారాలనుకూడా చేర్చవలసియుండును. అభూములు మష్రూతుల్ఖిద్మతుకు సంబంధించిన వయినయెడల వాటిని మినహాయింపు చేయబడదు.

సంచారులకు హెచ్చరిక

ప్రభుత్వ ప్రకటనశాఖవారి ప్రకటన

కొందరుసంచారులు బొంబాయి మొదలగువిదేశములకు విహారార్థము వెళ్లుచు వివిధములగు పరికరములుకొనుచు చేసి రైల్వేశాఖలో బుక్ చేయకనే తమవెంట తెచ్చుచుందురు. వారు అట్టివస్తువులను బుక్ చేయించవలసిన అవసరములేదనితలతురు. కొందరట్టి అట్టిఅపోహతో ఉంచుచు, కేవలము వాడుకలో ఉన్నవస్తువులకు మాత్రమే మహసూలుతీసికొనబడదని తెల్పుచున్నాము. కొందరువడిపోగుమోటారులను క్రయముచేసి రెండువిధములైన-ఒకటినిజమైనధరవ్రాయబడినది, రెండవది కొద్దిధరచేర్చబడినరశీదులువ్రాయించుకొని కొద్దిధరరశీదు సుంకపుశాఖవారికిచూపించి మహసూలుతగ్గించుకొనచూచుచుందురు. ఇట్టిప్రమాదమైనపద్ధతిగలవారికి తెల్పుటయేమనగా ఇకమీదట ఏవిధమునటనటస్థపడినచో మహసూలుకంటె చాలా ఎక్కువజుర్మానా చెల్లించవలసివచ్చును.

మార్పు

జాగీరుదారు కళాశాల ప్రిన్సిపాలు మౌల్వీ ఖలీలుల్లా అబ్దుల్లతీఫుగారివిచారత్తాయుతున్న కళాశాల ప్రధానోపాధ్యాయులుగా మార్చబడిరి. మౌల్వీ మహమ్మదు షఫీఉల్లాగారు, వరంగల్లు కళాశాల ప్రధానోపాధ్యాయులుగా వెళ్లెను న్నారు

మన నిజాంప్రభువుగారు ముస్లింలీగుకు ద్రవ్యసహాయము చేయలేదు

ప్రభుత్వ ప్రకటనశాఖవారిట్లు తెల్పుచున్నారు -

"మననిజాంప్రభువుగారు ముస్లింలీగువారికి గొప్పమొత్తముద్రవ్యము సహాయముచేసి వారు కాంగ్రెసుకు విరుద్ధముగా ఎన్నికలలో పనిచేయుటకు ప్రోత్సహించుచున్నట్లుగల ప్రకటింపబడినవార్త నిరాధారమైనది."

దొంగ సారాభట్టీలు

హైదరాబాదు, తీరు ౨౧:-

గజ్వేల్ సర్కిల్ ప్రోహిబిషను ఆబ్కారీ సబ్ ఇన్‌స్పెక్టరు మహమ్మదు యాఖూబులతీఫ్‌ఖాన్‌గారు, జాగీరుగ్రామమగు ధర్మారెడ్డిపల్లెయందురెండు దొంగ సారాభట్టీలను పట్టుకొని సిద్ధిపేట తాలూకా న్యాయస్థానమునకప్పగించిరి. అట నేరస్థుడగు చంద్రయ్యకు ఆరుసెలల కఠినశిక్ష విధింపబడెను.

సర్ఫేఖాసుకు చెందిన హిరాపూర్ మను గ్రామములో దొంగ సారాభట్టిపెట్టిన బాబూజీఅనువానికి పై న్యాయస్థానమువారు ఆరునెలలకఠినశిక్ష విధించిరి.

జాగీరుగ్రామమగు బత్యాపురమందు దొంగభట్టీపెట్టిన శాస్త్రాభరలు అరెస్టుచేయబడి భర్తకు ఆరునెలల కఠినశిక్ష, భార్యకు రు ౩౦ లు జుర్మానా విధింపబడెను.

నిప్పుచల్లార్చుయంత్రము

హైదరాబాదు: తీరు ౨౨:-

నిప్పుచల్లార్చుయంత్రముల స్టేషనులు మరిన్నినిర్మించుటకును, కొన్ని యంత్రముల ఖరీదిచేయుటకును ౨౫ లక్షల రూపాయీలు వ్యయపరచునట్లు తెలియుచున్నది. ప్రస్తుతము గల స్టేషనులుగాక మరిమూడు స్టేషనులును, ప్రతిస్టేషను ౧ కి రెండుయంత్రములును ఏర్పాటుచేయుటకు ఈప్రభుత్వముద్దేశించి విషయమాలోచించుటకుగాను బ్రిటిషిండియానుండి ఒకప్రవీణుని రప్పించుచున్నట్లు తెలియవచ్చినది.

పింగిలి జనార్ధనరెడ్డి స్మారకనిధి

విద్యార్థి వేతనములు

పైవిద్యార్థివేతనములుకొరకు దక్షిణ హైద్రాబాదు రెడ్డివిద్యార్థులు క్రిందిరువారుకు తమ దరఖాస్తులను జూన్ నెల 15వతేది 1937 లోగా చేరునట్లు పంపుకొనవలయును- కనిసము మెట్రిక్యులేషన్‌లో కడతేరినవారు టెక్నికల్ గాని, ఇంజనీయరింగు, వైద్యము గాని చదువదలచుకొనినవారు మాత్రమే దరఖాస్తుల పంపుకొనవలయును. ఇదివరలో విద్యార్థివేతనములు పొందినట్టి పాతవిద్యార్థులుకూడ తమపరీక్షాఫలితములను తెలుపుకొనుచు దరఖాస్తులు పంపుకొనవలయును- నూతనవిద్యార్థులు క్రిందు తెలుపు దరఖాస్తులవెంట దిగువవ్రాసిన సనదులుకూడ పంపుకొనవలయును-

1 మెట్రిక్ సనదు,
2 మెడికల్ సనదు,
3 నడవడి " "
4 పేదవాడని బుజువుచేయు సనదు
6 ఏయేసంవత్సరము ఏయేపరీక్షలో ఉత్తీర్ణుడైనదివివరము తెలుపుపత్రము

మిగిలిన వివరములను కార్యదర్శిని సంప్రదించి తెలిసికొనగలరు-

కె వి. నరసింహారెడ్డి
కార్యదర్శి
ఇంటినెం౦బరు 3180 రామకృష్ణదీన్నా
గౌలిగూడెము, హైద్రాబాదు.

పరీక్షాఫలితములు

౧౯౩౭ ఫసలీలో ఉత్తీర్ణులైన వారు

ఎం. ఏ.

[illegible]

మొదటిసంవత్సరము

[illegible]

రెండవసంవత్సరం

[illegible]

ఎం. ఎస్సి.

మొదటి సంవత్సరం

[illegible]

రెండవ సంవత్సరం

[illegible]

బి. ఏ.

[illegible]

[illegible]

[illegible]

స్త్రీలు

[illegible]

[illegible]

[illegible]

బి. ఎస్సి.

[illegible]

[illegible]

[illegible]

స్త్రీలు

[illegible]

[illegible]

ఎల్ ఎల్. బి.

(మొదటి సంవత్సరం)

[illegible]

రెండవ సంవత్సరం

[illegible]

[illegible]

ఉపాధ్యాయుల పరీక్షా ఫలితములు

[illegible] ఉత్తీర్ణులైన వరంగల్లు [illegible]

[illegible]

బాల్డ్విను గారు



[illegible]

[illegible]

[illegible]

భారత శాసన సభ ఎన్నికలు

కాంగ్రెసు విజయము

[illegible]

[illegible]

[illegible]

గృహ పరిశ్రమలకు ప్రోత్సాహము

[illegible]

[illegible]

[illegible]

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

నిజామాబాదు, హైదరాబాదు యం. జి. స్టేషనుల మధ్యగల అన్ని స్టేషనులలోను నం. 29 ను అప్ 30 [illegible]

1 [illegible] 1937 [illegible] 29 అప్ 30 [illegible] హైదరాబాదు యం. జి. నిజామాబాదు మధ్యగల అన్ని స్టేషనులలోను నిలుచును. [illegible] అన్ని స్టేషనులలోను [illegible] మార్చుకొనబడును.

30 ప్యాసింజరు		29 ప్యాసింజరు	
హైదరాబాదు యం. జి.	పో. 16—40	నిజామాబాదు	పో. 6—16
సికింద్రాబాదు	రా. 17—02 పో. 17—14	సికింద్రాబాదు	రా. 11—16 పో. 11—26
నిజామాబాదు	రా. 22—03	హైదరాబాదు యం. జి.	రా. 11—[illegible]

వివరములు స్టేషనులోనుండు టైంటేబిలు [illegible] 1937 [illegible] టైంటేబిలు [illegible] చూడవచ్చును.

22—5—37
సికింద్రాబాదు-[illegible]

చీఫ్‌ట్రాఫిక్‌మేనేజరు
[illegible]

హిందూ బాలికల అపహరణము

హిందువుల హర్తాళము

పెషావరు, మే-౨౨:-

చిన్న సేవా సమితి యొక్క యాజమాన్యము క్రింద నిన్న రాత్రి ఒక మహాసభ జరిగినది- మన్నె జిల్లాలోని టెటార్ ఖేలు గ్రామము నుండి సిక్కులు పలువురు హిందూ యువతులను అపహరించుకొని పోవుటను ఖండించుచు తీర్మానించబడెను- ఆయువతులందరును కన్యలే- అబాలికలనుమరల అధికారులు తెచ్చియిచ్చువరకు హర్తాళము జరుపుటకు నిశ్చయించబడెను. హర్తాళము పరిసమాప్తమునకు వచ్చునంత వరకు న్యాయవాదులు తమ న్యాయవాదవృత్తిని నిలుపుదల చేయవలెనని కోరబడెను. హిందువులే హెచ్చుగ నేడు హర్తాళము జరిపిరి-

అబోట్టబాదు, మే-౨౨,

డేరా ఇస్మైల్ ఖాన్ జిల్లాలో నిటాంక్ గ్రామమునకు సమీపమున ౧౨ మైళ్లదూరములో నున్న టాకోరీ గ్రామములోనికి ౧౨వ తేదిన అక్రాత్రి సమయమున గొప్పకొంగల దండు ప్రవేశించి, ఒకహిందూవనితను, ఒక బాలునిఅపహరించుకొనిపోవ ప్రయత్నించిరి- కాని వారు సులభముగ దరులు గానందున, వారిరువురును తుపాకితో కాల్చిచంపబడిరని తెలియుచున్నది-ఆ గ్రామము నుండి అనేకులు దోచుకొని పోబడెను-ఏడు హిందూ దుకాణములు కొల్లగొట్టబడెను, రెండు దుకాణములు, పట్వారీ ఖానా కాల్చబడెను-

౫౧ వ కాంగ్రెసు మహాసభ జరుగు చోటు

మహాత్ముని నిశ్చయము

సూరతు; మే౧౬,

ఏబది యొకటవ కాంగ్రెసు మహాసభను హరిపురమందు జరుపుటకు మహాత్ముడు నిశ్చయించెను. ఇది గుజరాతులో బార్డోలీ తాలూకాలో నొకచిన్న గ్రామము; తివాలీ రైల్వేలో మాడి అను స్టేషనుకు ౧౧ మైళ్లదూరమున నున్నది.

మహాసభకు రావలసినవారు యొక్క ఒండ్లలో నే యిచటికి రావలసి యుండును. అందువలన సభజరిగెడి కాలములో గ్రామస్థులకు ఆదాయము అధికమగును. వారిపురమునకు సమీపమున నున్న పల్లెలలో హరిజనులు (రాణిపరాజ తెగవారు) చాలమంది నివసించుచున్నారు వారందరును మహాసభకువచ్చుటకు వీలగును.'' అని మహాత్ముడు తెలిపెను మహాసభను హరిపురమందు జరుపుటకు సర్దారువల్లభాయి గారు కూడ సంగీకరించిరి.

ఇండియన్ సివిల్ లిబర్టీసు సభకు గాంధి గారి సందేశము

జూన్ నెల ౫వ తారీఖున లండను నగరమున జరుగనున్న "ఇండియా సివిల్ లిబర్టీస్'' మహాసభకు గాంధిమహాత్ముడు లండన్ నగరమందున్న "ఇండియన్ సివిలు లిబర్టీసు యూనియన్''యొక్క జనరల్ సెక్రెటరీయగు డా॥ కే.బి మీనన్ గారిపేర ఒకసందేశమును పంపెను. ఆసంఘము ఇంగ్లాండులో సివిల్ లిబర్టీసు కొరకై ఏర్పడియున్న నేషనల్ కౌన్సిలుయొక్కయు, లండను నగరములోని ఇండియా లీగుయొక్కయు యాజమాన్యము క్రింద జరుగనున్నది. బహుశః జగ్ర్టాండు రస్సెల్ గారు సభకు అధ్యక్షత వహింతురు.

గాంధి గారిసందేశము యీరీతిగ నున్నది:-

"పౌరుల హక్కులను సంరక్షించుటకు ఏదైనను, ఎప్పుడైననుసరే, తోడ్పడుచున్న యెడల, జాతవంతుల సానుభూతియును సహాయము తప్పక దానికి చేకూరగలదు"

అస్సాము అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ సమ్మె విరమించుట

ఘూబ్రి, [అస్సాము], మే ౨౧:-

అస్సాము అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ కార్మికులు సమ్మెకట్టి నేటికి ౧౫౯ దినములగుచున్నవి. ౩౦౦ తరువాత సమ్మెకట్టులో చేరకుండిన ౩౦౦మంది నిన్న సమ్మెకట్టులో చేరిరి.

ఈ సమ్మెను అంతమొందించుటకై సమ్మెకట్టినవారి ప్రతినిధులును, ఫ్యాక్టరీ మేనేజరును స్థానిక యం-యల్-ఏ-లును, డిప్యూటీకమిషనరుగారును సమావేశమై చర్చించిరి-ఈ సమ్మెలో రెండువందలమంది కార్మికులు చేరియున్నారు-సమ్మెకట్టినవారు యిన్ని దినములుగ శాంతియుతులై యుండిరి- కాని యిప్పుడు ఆందోళనము గలుగజేయుచున్నారు-నేడు [అనగా గురువారము నాడు] సాయంకాలమున దెబ్బలాట జరిగినది-విధేయతతో పని చేయుచున్న ఒక కార్మికుని సమ్మెకట్టినవారు చాల తీవ్రముగ కొట్టిరి-అందుచేత దెబ్బలకు పాల్పడినవాడు ఆసుపత్రికి చేర్చబడవలసివచ్చెను-

మల్ల యుద్ధవీర గామా గారి దక్షిణ హిందూస్థాన సంచారము

మద్రాసు మే-౨౦:-

గామా గారు యీ నెల ౨౯ ఆదివారమునందు మద్రాసువచ్చెదరు-వహారపుదేయునయిమాం బక్స్,హామీదా, మరి తొమ్మండ్రుగురు మల్లయుద్ధవీరులతో గామా గారు యిచ్చటసంచారము చేయనున్నారు- మద్రాసు, బెంగళూరు మైసూరు, ఫూటి, గుంటూరు,బెజవాడ, రాజమండ్రి, కాకినాడ, విజయనగరము, విశాఖపట్టణములందు ఏ-కోటయ్యగారు యీ సంచారమునకు [మునిసిపల్ కౌన్సిలర్]తగుఏర్పాటులు చేయుచున్నారు-యిమాంబక్సు గారికి మల్లయుద్ధమును ఓడించినవారికి ౧౫౦౦౦ రూపాయిలున్నూ;హామిదా గారినిఓడింపగలవారికి ౧౦౦౦౦ రూపాయిలునుయిచ్చెదమని గామా గారు చాటించి చేసినారు-గామా గారు మద్రాసునందు సుమారు ౧౫రోజులుందెదరు-మల్ల యుద్ధమునందు అభిమానముగలిగి అభ్యసించ కుతూహలము వున్నవారికి యిచ్చటకున్నంత కాలము నేర్పుటకుగామా గారు కుతూహలము గానున్నారు-

హిందూ మహాసభ సరిహద్దు విధానములో ప్రభుత్వమునకు చేయూత

క్రొత్తఢిల్లి మే-౨౩:-

ఇక్కడి హిందూమహాసభయొక్క యాజమాన్యము క్రింద నేటిసాయంకాలము ఢిల్లీహిందువులు సమావేశమై కొన్ని తీర్మానములను గావించిరి. మే నెల ౨౧వ తేదీన సరిహద్దు దినమును పాటించుడని ఆచార్యకృపాళని గారు గావించిన ప్రకటనమును ఖండించుచు ఒక తీర్మానము చేయబడెను-హిందువులందరును ప్రభుత్వముయొక్క సరిహద్దువిధానమును బలపరచవలసియున్నదని తీర్మానించి సరిహద్దు విధానమునకు ప్రతికూలత తెలుపుటకు ప్రదర్శనములు జరిగినచో అనుకూలత దెలుపుటకు గూడ ప్రదర్శనములుగావించు ఏర్పాటుచేయుటకు ఒక ఉపసంఘము ఏర్పాటుచేసిరి.

మరికొన్ని తీర్మానములు అళ్వారుమహారాజు గారి నిర్యాణమునకు సానుభూతి తెలుపునదియును, భోపాళములో హిందువులు సభజరుపకుండ దానినినిషేధించి, హిందువులకు లాఠీలకుగురి చేసినచర్యను ఖండించునదియు మరియు నమితమైన ఊరేగింపు జరుగకుండ అళ్వారు సంస్థానమునందలి బేహరారు గ్రామములో హిందువులపై తుపాకులు ప్రేల్చినందులకు ఫలితముగ బాధితులైనవారికి న్యాయము జరుపవలెనని ప్రభుత్వమును కోరునదియు గలవు- ౨౩ సంగీతం నిర్బంధ విమోచనం పొందిన యువకుల మోచనమునకు గారిని అభినందించుచు, ఒక తీర్మానము గావించబడెను-కుమారాణ్యము కార్యము నిర్వహించినందులకు బాంబాయి గవర్నమెంటుకూడ అభినందించబడెను. హెచ్చరిక చేయకయేసోనియా మాతుతీదేవాలయ సత్యాగ్రహులపై లాఠీప్రయోగము చేయబడుటను గూర్చి విచారించవలెననియూడ ఒక తీర్మానము చేయబడెను-

ఇండియన్ సైన్సు కాంగ్రెసు రజతోత్సవము

౧౯౩౮ సం॥ జనవరి నెల మొదటివారమున కలకత్తాలో రజతోత్సవము జరుగును. బ్రిటిషు అసోసియేషన్ రాయబారుల సప్తచక్రకాలమున ఇంగ్లాండునుండి ఇండియాకువచ్చి ఉత్సవములందు పాల్గొందురు. సర్ ఆచ్ నేష్టు రూధరుఫర్డుగారు అధ్యక్షత వహించెదరు.

బర్మాలో పండిత జవహర్లాలు

[illegible]

కాంగ్రెసుసభకు ఆహ్వానము

రంగూను, మే [illegible]—

[illegible]

స్వాగతోపన్యాసములు

రంగూను, మే [illegible]—

[illegible]

రంగూనులో పండితునికి కీరవము

రంగూను, మే [illegible]—

[illegible]

మలేద్వీపములో నెహ్రూగారి సంచారము

టాపింగు మే 24

[illegible]

రంగూను మే 24

[illegible] జరిగిన బహిరంగసభలో పండిత జవహర్లాలు గారు సామ్యవాదమును గూర్చి ఉపన్యసించిరి. [illegible]

పేక్షావారా జవహర్లాలు

రంగూనులోని [illegible] 19 [illegible]

సింగపూరు [illegible] స్వాగతము

సింగపూరు మే 20

పండిత నెహ్రూగారు [illegible]

రంగూను మే 17

[illegible]

ఈనెల 13వ తేదిరాత్రి రంగూనులో [illegible] 10000 [illegible]

పాలసీలు హోలినామములో ఇవ్వబడును

స్టార్ పాలిసీలు రద్దుకానివ్వు. పట్టాలు హోలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణమువల్ల [illegible] లాభము, శాశ్వత [illegible], సరళమైన [illegible] దగుపిలువలు, గ్యారంటీచేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు. విన వ్రాయుము.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి:— హనుమకొండ (దక్కను)


చదువుకొన్న ఏజంట్లు కావలెను—

డివిజనల్ ఆర్గనైజర్:—

[illegible]

ప్రసిద్ధ [illegible]

కస్తూరి మాత్రలు



[illegible] జ్వరము, దగ్గు [illegible] వాడుకకు [illegible] సీసాలకు రు ౦-౪-౦.

[illegible] ఔషధాలయం

[illegible]

ఏజంట్లు:—[illegible]

వీర్యస్తంభన రసాయనము

5 గంటలు వీర్యము ఆపును

[illegible]

డాక్టర్ [illegible] మెడికల్ హాల్ [illegible]

[illegible]

బేసినులో ఘనతర స్వాగతము

[illegible]

(బొంబాయిలో స్వాగతము)

[illegible]

కాంగ్రెసును బలపఱచుట

మహమ్మదీయ జనసామాన్యమును కాంగ్రెసులో చేర్చు ప్రయత్నములు

లాహోరు, మే ౨౧.

పంజాబులో కాంగ్రెసును బలపఱచుటకును, ముఖ్యముగా మహమ్మదీయ జనసామాన్యము కాంగ్రెసును దేశమును వ్యాపింపచేయుటకును డా॥ సత్యపాలుగారి నాయకత్వము క్రింద పంజాబు కాంగ్రెసు వాదులు ప్రయత్నించుచున్నారు. రాష్ట్రమందంతట కాంగ్రెసు కమిటీల నేర్పఱచుటకు మాష్టరు నందలాలుగారు ఆర్గనైజింగు సెక్రెటరీగా నియమింపబడిరి. పొలిటికలు డిపెన్సు కమిటీయను కమిటీ యేర్పఱపబడినది.

ఎన్ పటేకుమాస్పెల గారి రాకకై కాంగ్రెసువాదులు ఎదురుచూచుచున్నారు. వారు వచ్చి మహమ్మదీయులలో కాంగ్రెస్ సందేశమును వ్యాపింపజేసెదరు.

పంజాబు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ కార్యదర్శియగు డా॥ సత్యపాలుగారు నేటిరాత్రి లాహోరునుండి వెళ్లిరి. కలకత్తా, ఢిల్లీ, పాట్నాలలో మౌలానా అబుల్ కలీం ఆజాదు, మౌల్వీ అహమ్మద్ సయ్యద్, డా॥ సయ్యదు మహమ్మద్ మున్నగువారిని పంజాబులో కాంగ్రెసు ప్రచారమునకై తెచ్చుటకు వారు ప్రయత్నింతురు. మహమ్మదీయులలో కాంగ్రెసు ప్రచారము చేయించుటకును, రాబోవు భారతశాసన సభ ఎన్నికలలో కాంగ్రెసు వారికి జయము సమకూర్చుటకును ఈ కాంగ్రెసు నాయకులు ప్రయత్నించెదరు.

అలహాబాదు: మే ౨౧.

అలహాబాదు ముస్లిమ్ మాస్ కాంటాక్టు కమిటీ యొక్క ప్రథమసమావేశము నేడు జరిగెను. ఈ కమిటీలో హిందువులు మహమ్మదీయులుగూడ సభ్యులుగా నున్నారు. ఈ నగరమునందలి వివిధభాగములకు ప్రచారమునకై పంపబడిరి. కరాచీ కాంగ్రెసు తీర్మానము, సరిహద్దు రాష్ట్రమునకు సంబంధించిన తీర్మానము పంచిపెట్టబడుచున్నవి.

పంజాబు అహ్రారుసభలో ముస్లిమ్ లీగు నిరసనము

ముల్తాన్: మే ౨౧—

నేటిసాయంకాలము ప్రారంభమైన పంజాబు రాష్ట్రీయ అహ్రార్ మహాసభకు ౧౦ వేల మహమ్మదీయులు హాజరైరి. అమృతసరము ముల్తాను ముజఫర్ ఘర్, దేరాగాజీఖాన్, లయల్పూరు మున్నగు పట్నములనుండి కాంతి సైనికులు తండోపతండములుగా వచ్చిరి.

ఆహ్వానసంఘాధ్యక్షుడగు అబుల్ కయామ్ గారు మాట్లాడుచు మహమ్మదీయులు అధిక సంఖ్యాకులుగా కాంగ్రెసులో చేరవలెనని ఆయన ఉద్బోధించెను. ముస్లిమ్ లీగు ఈకాలము నాటికి పనికిరాదు. అది ప్రాతపడి పోయెను. అదిగాక అది ప్రజా ప్రతినిధి సంస్థకాదు. మహమ్మదీయుల ప్రత్యేక క్షేమములు సాధించుటకు అహ్రార్ సభయొక్కటే ఉత్తమసంస్థయని ఆయన చెప్పెను.

స్పెయిను ఫిర్యాదు

వాలెన్షియా, మే ౨౧

స్పెయిను యుద్ధములో ఇటలీ జోక్యము కలిగించుకొనుచున్నదని గట్టిసాక్ష్యము దొరికినది. దానిని నానాజాతిసమితివారికి తెలుపుటకై డెల్వాయోగారి అధిపత్యమున కొందరు స్పెయిను ప్రభుత్వప్రతినిధులు ప్యారిసునగరమునకు బయలుదేరుచున్నారు.

బెరారు ప్రిన్సుకు హైకమీషనరు విందు

లండను. మే ౨౧:—

బీరారు రాకుమారునకు (హైదరాబాదు యువరాజు) వారిసతీమణికి నేటిదినము సర్ ఫిరోజుఖాన్ నూనుగారు ఇండియా ఆఫీసులో విందొసగిరి. ఈ విందునకు కెట్లాండు ప్రభు దంపతులు, సర్ సామ్యులుహోరుగారు వారిసతి బరోడ గైక్వారు, బరోడ యువరాజు, బరోడ మహారాణి, సర్ సిఫతుల్లాఖాను, లాయిడు ప్రభుదంపతులు, పెస్టను ప్రభుదంపతులు, సర్ మోదీలాలుగారు మరి అనేకమంది ప్రముఖులు వచ్చియుండిరి.

The best medium for reaching 7 million Andhras, of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

Vol. 12. | Mondy 31—5—1937 | No. 7

గంజాయి పంట

మత్తుకలిగించే పదార్థములలో గంజాయి ఒకటి. దీనిని ఎవరూ పండించవచ్చును? కాని ఎవరుబడితే వారు పండించటానికి వీలులేదు. మన రాజ్యంలో యీపంట మహకమా అబ్కారీ వారి నిగరానీలో జరుగుతుంది. యిందుకై వికారాబాదుకు సమీపంలోవున్న "శిలారు" "అఖ్నాపూరు" అనే గ్రామాలు ఏర్పాటుచేసారు. వాతావరణాన్ని బట్టి ఆప్రదేశం చాలామంచిది. ఎత్తులో నీలగిరితర్వాత యిదేనంటారు. అపరిమితమైన చలి. యీపంట అక్కడి ప్రజల చేతనే అవుతుంది. అందువారికి మంచిప్రవీణత వుంది కాబట్టి ప్రభుత్వమువారు, తమయొక్క అధీనములో అక్కడివారి చేతనే యీపంటపండింపుతారు. యీపంటఏవిధంగా పండించేది. ప్రభుత్వంవారు, యిందులకై ఎంతశ్రద్ధతీసుకొనేదీ, యీవ్యాసంలో వివరిస్తాను.

ఎటువంటిభూమికావలెను

గంజాయిపంటకై నల్లరేగడి అవసరం. యిసుక, కంకర ఎక్కువవుండకూడదు. చాలాపల్లంకూడా కాకూడదు, అవసరమైనప్పుడు నీరు కట్టటానికి తగినట్లుగావుండాలి. అందుకైనీటి వసతికూడావుండాలి. ఒకసంవత్సరం పండించినతర్వాత మళ్లీ వచ్చుసంవత్సరం ఆభూమిను ఖాళీగా నేవుండాలి. లేదాఅందు పొగాకు, మిరపకాయలు పండించాలి. అందువల్ల బలంఎక్కువవుతుంది.

పండించేవిధం

వర్షాకాలానికిముందుగానే భూమియొక్క ఏర్పాటు జరుగుతుంది. మొదట దుక్కిదున్ని పెంటవేస్తారు. తర్వాత అయిదారుసార్లు దున్నుతారు. దీనికిముందు గొర్రెలమందలను కూడాతోల్తారు. ఎకరానికి ౨౦౦ నుంచి ౩౦౦ బండ్లవరకు ఎరువుతోల్తారు అప్పుడు విత్తనాలకుభూమి సిద్ధమవుతుంది. సప్టెంబర్, మొహారు నెలలలో విత్తనాలుచల్లుతారు. ఎకరానికిరెండు, రెండున్నరసేర్ల విత్తనాలవసరం. విత్తనాలుదిన్నగా ఒకేచాలులోచల్లుతారు, యిందుకుకూడా అనుభవంకావాలి. చట్టూరెండు గజాలస్థలం తిరగటానికి విడుస్తారు. ఒకచాలుకు రెండవచాలుకు మధ్యఒకగజంస్థలం విడుస్తారు. అయిదారు రోజులతర్వాత మొక్కలు మొలిచి,రెండువారాలవరకురెండు,ఏడు అంగుళాలఎత్తవుతవి. అప్పుడు ఒకగజంస్థలములో నాలుగు మొక్కలుచొప్పునవుంచి, మిగతావాటిని పీకివేస్తారు. యిట్లాచేయటంవల్ల, వున్నవాటికి బాగాఎదిగే అవకాశందొరుకుతుంది.

"పరకాయి" అనగానేమి?

గంజాయిపంటలో ముఖ్యంగా గమనించవలసినవిషయం ఒకటివుంది– చెట్టుపకాయ ఎక్కువగా కాయకూడదు. కాయలెక్కువయిన ట్లయితే, గంజాయిలోని గుణం నశించిపోతుంది. నిషాతక్కువయి కూడితమునకు నేటప్పుడు ప్రభుత్వంవారికి నష్టంకూడాఅవుతుంది. చెట్లలో కాయలు ఎక్కువగాకటానికి అనేకకారణాలున్నాయి. ముఖ్యమైనవియివి.

గంజాయిచెట్లలో గాడా ఆడచెట్టు, మొగచెట్లు అని రెం[illegible]ట. మొగచెట్టుయొక్క [illegible] వగా [illegible]యెడల [illegible] అం[illegible]దుకనే మొగచెట్టును జబ్బుచెట్టంటారు. మూ[illegible]మండి ప్రకృతియొక్క చిత్రం!

రెండవది, యీగంజాయిచెట్లకు కొన్నిజబ్బులుకూడావస్తయి, యిదిఅంటువ్యాధి ఒకచెట్టు నుండి మరియొకదానికి ప్రాకుతుంది వీటికివచ్చే జబ్బులు చాలావున్నవి. ఫొంగపోత, కొతిమీర కుక్కపండ్లు, పైరియా ముఖ్యమైనవి. ఆజబ్బులవల్ల కాయలుఎక్కువయి గంజాయి చెడిపోతుంది. మొగచెట్లని, జబ్బుచెట్లని, వాటికొచ్చేపలువిధములైన వ్యాధులను, అనుభవం గల, గంజాయిని పండించేవాళ్లే తెలుసుకొనగలుగుతారు.

యీజబ్బులలోకూడా ఒకదానికి రెండవదానికివుండేభేదం స్వల్పం. కాబట్టి, మొగచెట్లని, వ్యాధులకలిగిన చెట్లని, పరిశోధించి పరిశీలించిపీకివేస్తారు. దీనినే "పరకాయి" అంటారు. చెట్టుపెరిగిన అయిదారువారాలతర్వాత నుంచి యీపరకాయిపని ప్రారంభమవుతుంది– కొమ్మలయొక్క పండులు చూచి పనివాండ్లు వెంటనే గ్రహించుతారు. యిట్లు పీకివేసినవాటన్నిటినీ ఒకచోటప్రోగుచేసి కాల్చివేస్తారు. యిట్లా, పంటచేతికివచ్చేవరకు ఎన్నోసార్లు పరకాయిజరుగుతుంది. పరకాయితర్వాత గజానికి ఒకటిరెండు చెట్లేమిగులుతవి. వాటినికూడా గొనలుప్రథమంలో తెంపుతారు. అందువల్ల చెట్టుబాగావృద్ధివుతుంది.

కోత, సిద్ధంచేయుటం

గంజాయిపంట చేతికిరావటానికి అయిదారుమాసాలు పడుతోంది పంట సిద్ధమయేవరకి, ఆకులన్నీరాలి, మొగ్గగామిగిలివుంటయి, నాటి ఆకుపచ్చరంగు ఎరుపుడాలుగామారుతుంది. కోతకువెంటనే సేద్యగాండ్రుకోయ అజ్ఞతీసుకుంటారు. కోతకువారంముందుగా సాంతం చేను పనీరుకడుతారు. తరుపరి మంచిఅనుభవముకల పంచాయతలిసి, చూచాయగా ఎంతపంటఅయ్యేది నిర్ధారణచేస్తారు. తర్వాతకోత ప్రారంభమయి కట్టలుకడుతారు. యీకట్టలు పాస్‌పోర్టుద్వారా, జవాన్లనిగరానీలో, చేలోనుంచి, "మ్యానిఫ్యాక్చరింగ్ యార్డు"కు పంపుతారు. పాస్‌పోర్టులో వివరాలన్నివుంటయి.

తర్వాత ప్రతిసేద్యగాడు తనమండీలో చెట్లనుండి కడీలలు వేరుపరుస్తాడు. వీటిని ఎండలో ఒక అంగుళంమందంగా పరుస్తారు. వీటినితిప్పుతూఉంటారు. యీవిధంగా వాటినుండి, భంగు, సంజలు, పుల్లలు వేరుపరుస్తారు. యీవిధంగా ఖమాయిషుజరుగుతుంది [illegible] తొక్కిలలను తొక్కుతారు పరుస్తారు. చెత్తంతాతీసివేస్తారు. చూరా క్రిందపడుతుంది. అదేభంగు.

తర్వాత ఎనిమిదినుంచి పదిపౌనులవరకు గంజాయితూచి ప్రెస్‌కుపంపుతారు. యీప్రెస్సులో అడుగునఒకరేకుంటుంది. దీనిపై కాగితం పరుస్తారు. తర్వాతగంజాయి, తర్వాత మళ్లీకాగితం మళ్లీరేకు. యీవిధంగా మూడుపాళ్ల దొంతరలుగాపరుస్తారు. మూడువాళ్లునిమిషాలు ప్రెస్‌చేసి, కేక్సుగాచేస్తారు. పెద్దవాటినుంచి మళ్లీచిన్నవిగాకోసి, ఒకటిరెండురోజులు ఎండబెట్టి, సరిగాతూకముచేసి, పెట్టెలలోనింపి, ఎగుమతిచేస్తారు. యిది గంజాయిపండించి. పంపించే పద్ధతి. పంటతర్వాత, చేవంతాదున్నుతారు మిగిలినకట్టె, చెత్త మొదలగునదంతా కాల్చివేస్తారు.

పైనవ్రాయబడ్డదంతా దేశీ గంజాయి పంటవిధానం. అయిదారు సంవత్సరములనుంచి మనదగ్గర బెంగాలు విత్తనాలుతెచ్చి గంజాయి పండించుతున్నారు. దానిని, "అల్మోరా గాంజా" అంటారు. పండించేపద్ధతంతాయిదే. కాని, యీరెండింటిలో కొంతభేదం వుంది. అదియిక్కడ వివరిస్తాను.

అల్మోరాలో పరకాయి మూడోవారమునుంచి ప్రారంభమవుతుంది. పంట మూడుమాసాల్లో చేతికొస్తుంది. దేశీదానికి, పరకాయికరకనీసం చేతికి రావటానికి అయిదారుమాసాలుకావాలి. అల్మోరాలో జబ్బులుఎక్కువవుండవు వున్నా త్వరలోతెలుసుకోవచ్చు. దేశీగంజాయిలో అట్లాకాదు. అల్మోరాపంట దేశీదానికన్న ఎక్కువవుతుంది. అల్మోరాగాంజా ఎండటానికి ౧౨ ఘంటలు చాలు దేశీగంజాయికి ఒకరోజు కావాలి. మొత్తంపై దేశీగంజాయిపంట చాలాకష్టం, బహుజాగ్రత్తగా చెయ్యాలి.

అల్మోరా దేశీదానికన్న చాలాతేలిక, కాని, నిషాలోమట్టుకు దేశీదానికున్నంతిపవరు అల్మోరా గంజాయికిలేదు. అందుకనే దీనివాడుక ఎక్కువ.

యికక్లుప్తంగా సర్కారువారి శ్రద్ధ గురించికొంచెం చెబుతాను. సాధారణంగా ఆజారునెలనుంచి సర్కారునిగరాని ప్రారంభమవుతుంది. చుట్టూగుడిసెలువేస్తారు. పహారాలు ఏర్పాటవుతయి, రాత్రిళ్లు పెట్రోమాక్సు లైటులుగువల్ల ఆప్రదేశంపగలుమనోహరంగావుంటుంది. పగులుమంచెలమీదవుండి, రాత్రిళ్లుతిరుగుతూ జవాన్లు పహారాలిస్తారు.

రాత్రిపహారాగురించిపొంయింకోల సోపీశాపట్లన్నీజరుగతయి. ఇన్స్పెక్టర్లు, సబిన్స్పెక్టర్లు గస్తుతిరుగుతూవుంటారు.పనులెవరయినా చేలో ప్రవేశించినదీ, దొంగతనమయినదీ, మొదలగు విషయాలను శ్రద్ధగా పరిశీలించుతారు. ఏవరయినా అనుమానంవుంటే ఆలారంయిస్తాడు, అందరూకూడుతారు విచారణ జరుగుతుంది.

పనుఖపనిచేసేవాళ్లు లోపలికి వెళ్లేటప్పుడు, బయటికి వొచ్చేటప్పుడూ సరిగ్గాదుడ్డీ చూస్తారు– స్త్రీలను పరిశీలించటానికి ఆడమనిషివుంటుంది.ఏకొద్ది దొంగతనంజరిగినాకనిపెడతారు.

పనివాళ్ళు బయటికివెళ్ళేటప్పుడువాండ్లబట్టలు కూడా విప్పిస్తారు–వాటిపైనుండి,ఏవిధమయినచెంగ బయటదొరుకుతుంది అనేకమంది చేలో ఏర్పాట్లు యీవిధంగా [illegible] గా పకడు [illegible]వుంటుంది – అక్కడ పెద్ద ఆఫీసరు [illegible] వుంటారు.

పంటసిద్ధమయిన తర్వాత గంజాయిపై పాలు ఎగుమతిచేసే వరకు బహుశ్రద్ధగా, జాగ్రత్తగా, ఉద్యోగస్థులునిగరానీ చేస్తూవుంటారు.

మొత్తముపై గంజాయి పంట విషయంలో మన ప్రభుత్వం ప్రత్యేకమైనశ్రద్ధ తీసుకుంటున్నది–ప్రతిసంవత్సరము లక్షలు [illegible] వస్తున్నది–మత్తుపదార్థములకై శ్రద్ధతీసుకున్న ఏమిలాభమని కొందరుభావించవచ్చును కాని అది గొప్పపొరపాటు–ప్రభుత్వం శ్రద్ధ తీసికోకపోయినట్లయితే, ప్రతివాడుపండించి, గంజాయి దమ్మిడీకొచ్చేదే! యికఫలితంగురించి వేరుగాచెప్పనవసరంలేదు–అట్లాకాకుండానే యీపంటను తమ స్వాధీనంలోకి తీసుకున్నది ప్రభుత్వంవారు–అంతేకాదు తగు [illegible] కూడా–ఏర్పాటుచేశారు–ఎవరైనా పండించినట్లయితే కఠినశిక్ష–ప్రభుత్వమువారి పంటలో, ఎట్టిదొంగతనంజరిగినా,ఉద్యోగస్థులుతగినశ్రద్ధ తీసుకోకపోయినా శిక్షించుతారు–అన్నివిధముల [illegible] కట్టుదిట్టములు [illegible] గా యిటువంటిమత్తుపదార్థముల అలవాటు పూర్తిగామాన్పించవలెనేయనేదే ప్రభుత్వంవారి ఉద్దేశ్యము–అంతులేనన్ని కట్టుదిట్టములు, ఎట్టి అనవసరమైనకట్టుదిట్టములులేక, లాభదాయకమగు యితరపంటలకుకూడా యిట్టిప్రత్యేకపోషణమత్యవసరము–అది గమనించియే దయామయులగు మనప్రభుత్వంవారు వ్యవసాయపుశాఖ నేర్పరచియున్నారు–దానికి లక్షలకొలది ఖర్చుబెట్టుచున్నారు–కాని యింకను మనకర్షకులు తగులాభముపొందినట్లు కనుపడుటలేదు–అందుకు కారణము కర్షకులసంగతితెలిసి అంతు ప్రాముఖ్యత తెలియదు–ప్రభుత్వంవారు యిది గమనించవలయును–ప్రజలుకూడా ప్రభుత్వమువారు కలుగచేయు యీసౌకర్యములకు కృతజ్ఞతతెల్పుచు తగులాభముపొందవలయునని, తమకు ప్రభుత్వంవారిచ్చు హక్కులను తెల్పుకొనవలయును.

"కుంటముక్కల"

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేనిచో జవాబు ఇవ్వబడదు. తమ పేరులు వేరు వ్రాయవలెను.

నోట్:— చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును.

గోలకొండ కథలసంచిక

చందాదారులకు [illegible]

[illegible] G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy